NOW YOU CAN
WWW.FUSION9USA.COM
PH:408-296-2277



Saturday, Au
Sunday, Aug



యూనికోడ్ ఎందుకు? – పాఠకుల ప్రశ్నలు
FAQ of READERS
మా సహ



# వనభోజనాలు చేసిన తెలుగు 'టీమ్'



చిన్నారుల ఆటపాటల, యువతీయువకుల కేరింతల, యువజంటల సయ్యాటలు, తల్లిదండ్రుల ఆనందోత్సాహాల మధ్య తెలుగు అసోసియేషన్ ఆఫ్ మినెసొటా(టీమ్) వారి వార్షిక వనభోజనం సాగింది. ఈ నెల 24న బ్లూమింగ్టన్‌లోని హైలాండ్ లేక్ పార్క్‌లో ఈ కార్యక్రమం జరిగింది. ఇందులో దాదాపు 500 మంది తెలుగు వాళ్లు పాల్గొన్నారు.

ఆహ్లాదరకమైన వాతావరణంతో పార్క్ ఈ కార్యక్రమానికి ఆతిధ్యమిచ్చింది. హాజరైన వారికి టీమ్ ఎగ్జిక్యూటివ్ పద్మ, శైలజ, రమేశ్‌లు వనభోజనాన్ని ఏర్పాటు చేశారు. లోకల్ తెలుగు టాలెంట్స్ ఏర్పాటు చేసిన మ్యూజిక్ బ్యాక్‌గ్రౌండ్‌తో విందులను ఆరగించారు. అనంతరం చిన్నా, పెద్ద కలిసి ఖోఖో ఆడారు. మరో విభాగం వాళ్లు వాలీబాల్ ఆడుతుండగా ఈ గేమ్‌లో పిల్లలు ఉత్సాహంగా పాల్గొన్నారు.









## టాప్ టెన్ కథనాలు

- నమస్తేఆంధ్ర ఇకపై యూనికోడ్‌లో!
- ఫేస్‌బుక్‌లో 'ముఖ్యమంత్రి'
- యడ్యూరప్పకు ఉద్వాసన
- తెలంగాణపై 'జగన్' చెప్పాలి
- కేసీఆర్‌పై కేసునమోదు
- 'సెగ' సినిమా రివ్యూ
- తల్లి కాబోతున్న 'సుహాసిని'
- ఆయన నకిలీ ముఖ్యమంత్రి
- 'జగన్' కోసం 'ఈనాడు'
- రాఖీసావంత్‌కు రాందేవ్‌బాబా కావాలట

## టాప్ టెన్ గ్యాలరీలు




యువజంటలు బోట్‌రైడింగ్‌కు వెళ్లగా, మధ్య వయసు వాళ్లు పార్కులో తిరుగుతూ సరదాగా గడిపారు. విశ్రాంత సమయంలో స్నాక్స్ సర్వ్ చేశారు. ఆంధ్ర ప్రదేశ్ నుంచి గాంధేయ వాది, సర్వోదయ సంస్థ అధ్యక్షుడు ప్రసాద్ ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఆయనను వెంకట్ కొత్తూరి పూల బొకేతో సత్కరించారు.



టీమ్ ప్రధాన మోటో అయిన తెలుగు భాష, సంస్కృతిని వ్యాపితం చేయలనే వాక్యాన్ని మననం చేసుకొన్నారు. టీమ్ చేపడుతున్న కార్యక్రమాలను వెంకట్ వివరించారు. ఈ సందర్భంలో చిన్నారులకు తెలుగు భాషా జ్ఞానంపై క్విజ్ నిర్వహించారు. అనంతరం కార్యక్రమమంతా తెలుగు పాటలతో సాగిపోయింది.

అధ్యక్షుడు హరి పల్లెంపాటి, వైస్ ప్రెసిడెంట్ సుధీర్ నందమూరు, జెన్, టీమ్ సెక్రటరీ సూర్యదుగ్గిరాలలు కార్యక్రమ నిర్వహణపై తమ ఆనందాన్ని వ్యక్త పరిచారు. ఈవెంట్ నిర్వాహకులకు, వలంటీర్లకు తమ అభినందనలు తెలిపారు.



